ఐదేండ్లలో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలు పూర్తి

- మార్కండేయ లిఫ్ట్ ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- నియోజకవర్గంలోని ఐదు సబ్ స్టేషన్లకు భూమిపూజ



సమావేశంలో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

నాగర్కర్నూల్/తిమ్మాజిపేట/బిజినేపల్లి/ తాడూరు, జనవరి 12: వచ్చే ఐదేళ్ళలో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి పాలమూరు జిల్లాను సస్య శ్యామలం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం ఆయన మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లురవి, ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు రాజేశ్‌రెడ్డి, నారాయణరెడ్డిలతో కలిసి నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలోని 89.41 కోట్లతో నిర్మించిన మార్కండేయ లిఫ్ట్‌ను ప్రారంభించారు. అదేవిధంగా తిమ్మాజిపేట మండలం పోతిరెడ్డిపల్లి, బిజినేపల్లి మండలం పాలెం, నాగర్‌కర్నూల్ మండలం శ్రీపురం, గన్యాగుల, తాడూరు మండలం ఇంద్రకల్ గ్రామాల్లో 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ సబ్‌స్టేషన్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు ఏడాదికి 20 వేల కోట్లతో ఐదేళ్ళలోపు లక్ష కోట్లని ధనంతో పూర్తిచేసి 12వేల ఎకరాలకు సాగునీటిని అందిస్తామన్నారు. ప్రాజెక్టులను పూర్తిచేసి పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేయడమే ప్రజా ప్రభుత్వ పాలన లక్ష్యమన్నారు. పాలమూరును కోనసీమగా మార్చడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. తమ ప్రభుత్వం ఏ పని చేసినా మనసుపెట్టి పనిచేస్తుందని, చెప్పింది చేస్తాం, చేసేదే చెబుతామని, ప్రాజెక్టులను పూర్తిచేసి పాలమూరు ప్రజల రుణం తీర్చుకుంటామన్నారు. మిగతా ప్రాజెక్టుల సొతం యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేసి రైతులకు సాగునీరు అందిస్తామన్నారు. రాష్ట్రంలో 24గంటల నాణ్యమైన విద్యుత్ అందిస్తామని, మిగులు విద్యుత్‌ను ఇతర రాష్ట్రాలకు ఇస్తామన్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన ప్రతికుటుంబానికి ఉచితంగా 200యూనిట్ల కరెంటు ను గృహజ్యోతి పథకం ద్వార మార్చి1 నుంచి అందజేస్తున్నట్లు గుర్తు చేశారు. డిస్కంపై భారం పడకుండా ప్రజాప్రభుత్వం ఆ డబ్బులను చెల్లిస్తున్నదన్నారు. పంటలకు పంట నష్టపరిహారం చెల్లించడంతోపాటు పంటబీమా, రైతుబీమా, ప్రీమియం డబ్బులను కూడా ప్రభుత్వమే రైతుల పక్షాన చెల్లిసుదన్నారు. పైరవీలు లేకుండా దళారుల బెడదలేకుండా అవసరమైన ఉన్నచోట అడిగి రైతులకు ట్రాన్స్‌ఫార్మర్లు అందజేస్తున్న ఘనత ప్రజా ప్రభుత్వానిదేనన్నారు. విద్యుత్‌శాఖలో అత్యవసర సమస్యల పరిష్కారం కోసం 1912 నెంబర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. త్వరలో ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లను నిర్మాణం చేయబోతున్నామని, మహిళలను కోటీశ్వరులను చేసేందుకు వడ్డీలేని రుణాలు ఏడాదికి 20వేలకోట్లు, ఐదేండ్లలో రూ.లక్షకోట్లు ఇస్తామన్నారు. మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలని, ఆర్థికంగా నిదొక్కుకోవాలనే ఉద్దేశంతో వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో మహిళలను భాగస్వామ్యం చేస్తున్నామన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని అభివృద్ధి చెందాలని కోరారు. కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లురవి, ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు రాజేశ్‌రెడ్డి, నారాయణరెడ్డి, విద్యుత్ సీఎండీ ముషర ఫఖలీ, కలెక్టర్ సంతోష్, ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

భృంగివాహనంపై ఊరేగిన ముక్కంటీశుడు

భృంగి వాహనంపై కొలువైన స్వామి అమ్మవార్లు

శ్రీశైలం, జనవరి 12 : శ్రీశైలంలో సంక్రాంతి బ్రహోత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లు భృంగి వాహనాధీశులై భక్తులకు దర్శనమిచ్చారు. పంచాహ్నిక దీక్షతో ఏడురోజులపాటు జరిగే బ్రహోత్సవాల్లో రెండో రోజు ఉదయం స్వామి అమ్మవార్లకు విశేష పూజలు నిర్వహించినట్లు ఈవో శ్రీనివాసరావు తెలిపారు. గ్రామోత్సవంలోభాగంగా భృంగివాహనాధీశులైన స్వామి అమ్మవార్ల ఆలయ పురవీధుల్లో విహరించారు. స్వామి అమ్మవార్లకు అత్యంత సన్నిహితులైన చెంచు కళాకారుల జానపదాలు, కోలాటాలు, హరి దాసులు వివిధ రకాల విన్యాసాల సందడితో ఊరేగింపు కొనసాగింది.

మున్సిపల్ చైర్మన్‌కు సన్మానం



మున్సిపల్ చైర్మన్‌ను సన్మానిస్తున్న ప్రజలు

కల్వకుర్తి, జనవరి 12 : కల్వకుర్తి మున్సిపాలిటీ 11 వార్డు (విద్యానగర్) ప్రజలు ఆదివారం మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం, వార్డు కౌన్సిలర్ చైతన్యరెడ్డి, కిషోర్‌రెడ్డి దంపతులను సన్మానించారు. వార్డులో మౌనిక వసతులకల్పించడంతో పాటు, పూర్తిస్థాయిలో సీసీ రోడ్డు, మురుగుకాల్వల నిర్మాణాలు పూర్తిచేసి కాలనీలను అభివృద్ధి పతంలో ముందుకు తీసుకెళ్లారని అభినందిస్తూ సన్మానం ఏర్పాటు చేశారని తెలిపారు. గత ఐదేండ్లుగా వార్డులో అభివృద్ధి చోటు చేసుకుందని, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్ కృషి వల్ల సాధ్యమైందని కాలనీవాసులు పేర్కొన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ పరశురాములు, కృష్ణమూర్తి, జగదీశ్, ప్రభాకర్, రవీందర్, దామోదర్, వెంకయ్య పాల్గొన్నారు.

క్రీడలు ఆత్మస్థైర్యాన్ని పెంచుతాయి

క్రీడాకారులను కరచాలనం చేస్తున్న శ్రీనివాస్

నాగర్‌కర్నూల్ రూరల్, జనవరి 12 : క్రీడలు యువకుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపడానికి ఉపయోగపడుతాయని డీవైఎఫ్ఐ ఉమ్మడిజిల్లా మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్ అన్నారు. ఆదివారం దేశిటిక్యాలలోని మూడోవార్డులో ఉమ్మడి జిల్లాస్థాయి కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభించారు. జనవరి 12,13 ,14వ తేదీల్లో నిర్వహించే కబడ్డీ పోటీలను ఉపయోగించుకుని క్రీడల్లో ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీసర్పంచ్ అచ్చుతారెడ్డి, శేఖర్‌రెడ్డి, పుల్లారెడ్డి, భూపాల్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, సంజీవరెడ్డి, శేఖర్ గౌడ్, మాధవరెడ్డి, డీవైఎఫ్ఐ జిల్లా సహాయకార్యదర్శి నాగపూర్ మధు, సీఐటీయూ జిల్లా కోశాధికారి అశోక్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

చికిత్సపొందుతూ యువకుడి మృతి

రవితేజ

వంగూరు, జనవరి 12 : మండలంలోని తుమ్మలపల్లికిచెందిన రవితేజ ఈనెల 5న ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు తీవ్రంగా గాయపడ్డ రవితేజను హైదరాబాద్‌లోని గాంధీ దవాఖానకు తరలించారు. ఆదివారం చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు. కల్వకుర్తిలోని ఓ పెట్రోల్ బంకులో పనిచేస్తున్న రవితేజ డబ్బుల విషయంలో తేడారావడంతో బంక్ యజమాని తీవ్రంగా మందలించాడు. దీంతో మనస్తాపం చెందిన రవితేజ ఒంటిపై పెట్రోల్ పోసుకుని అంటించుకున్నాడు. దీంతో తల్లిదండ్రులు బోరున విలపిస్తున్నారు.

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియ జేయునది ఏమనగా, నా క్లయింటు ఓరుగంటి మాధురి తండ్రి ఓరుగంటి శంకర్ లింగం, వృత్తి: గృహిణి, నివాసం: అచ్చంపేట వినాయక నగర్ కాలనీ, అచ్చంపేట పట్టణం నాగర్‌కర్నూల్ జిల్లా వారు నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం, తంగపూర్ శివారులో గల సర్వే నం.105/ఆ, 105/ఆ,105/ఇ లో గల ప్లాట్ నెం. 22,వైశాల్యం 121.00చ॥గ॥లు గలది.నా క్లయింట్ ఓరుగంటి మాధురి గారు శ్రీమతి గోపాల మల్లమ్మ భర్త లక్ష్మయ్య గారి దగ్గర రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 2812/2034, తేది 01-09-2024 ద్వారా కొనుగోలు చేసియున్నారు. అట్టి ప్లాటుకు సంబంధించిన రిజిస్టర్డ్ లింకు డాక్యుమెంట్లు నెం. 1775/2006, తేది.13-09-2006 మరియు 1807/2011,తేది 23-06-2011 గలవి. తేది. 15-10-2024 రోజున అందాజ సమయం ఉయదం 10.30లకు నేను అచ్చంపేట నుండి హైదరాబాద్ వెళ్లుటకు అచ్చంపేట ఆర్.టి.సి. బస్‌స్టాండు దగ్గర ఉన్నప్పుడు పోయినది. ఒకవేళ సదరు డాక్యుమెంట్లు అసలు దస్తావేజులు ఎవరైన కలిగి ఉన్నచో ఈ ప్రచురణ తేది నుండి (7) రోజులలో ఈ బిగువ సంతకం దారుని వద్ద సంప్రదించగలరు.

జి. రాజేందర్, అడ్వకేటు,
అచ్చంపేట పట్టణం, నాగర్‌కర్నూల్ జిల్లా.
సెల్: 9440231223

వివేకానంద బోధనలు ఆచరణీయం

జయంతి వేడుకల్లో కలెక్టర్ సంతోష్

నాగర్‌కర్నూల్, జనవరి 12 : స్వామి వివేకానంద బోధనలు అందరికీ ఆచరణీయమని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. ఆదివారం స్వామి వివేకానంద జయంతి వేడుకలను కలెక్టరేట్‌లో జిల్లా క్రీడలు యువజన శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వివేకానంద జయంతిని జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకొంటున్నామని, వివేకానందుడి బోధనలు నేటి యువతకు ఆదర్శనీయమన్నారు. ఆయన చూపిన మార్గంలో పయనించి, సమగ్ర అభివృద్ధికి సాంస్కృతిక అభివృద్ధికి, సమాజాభివృద్ధికి తోడ్పాడు అందించాలన్నారు. విలువైన సమయాన్ని నేటి యువత సద్వినియోగం చేసుకొని సన్మార్గంలో పయణించి ఉన్నత లక్ష్యాలనుచేరుకునే విధంగా అభివృద్ధి చెందాలన్నారు. కార్యక్రమంలో జిల్లా క్రీడల యువజనశాఖాధికారి సీతారాంనాయక్, పాల్గొన్నారు.

అమ్రాబాద్‌లో..

అమ్రాబాద్ జనవరి 12 : అమ్రాబాద్, పదర ఉమ్మడి మండలాల్లో వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కూడలిలోని వివేకానంద విగ్రహాలకు పూలమాల వేసి స్మరించుకున్నారు. అమ్రాబాద్‌లో వివేకానంద యూత్, ఏకల్ గ్రామోత్సవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హరీష్‌గౌడ్, పరమేశ్వర్‌గౌడ్ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో శంకరయ్య, బాలింగంగౌడ్, బాలీశ్వర్, సత్యనారాయణ, శ్రీనివాసులు, నాగరాజు, శంకర్‌గౌడ్, అక్షిత్‌గౌడ్, భాస్కర్, పరమేశ్, పాల్గొన్నారు.

కల్వకుర్తిలో..

కల్వకుర్తి, జనవరి 12 : పట్టణంలోని గాంధీనగర్ బంగారు మైసమ్మగుడి వద్ద ఆదివారం వివేకానంద సేవా బృందం ఆధ్వర్యంలో వివేకానందుడి జయంతిని ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో సభ్యులు దుర్గాప్రసాద్, ఆంజనేయులు, వివేకానంద, రాఘవేందర్, రవి, లక్ష్మీనర్సింహ, రాములు, శ్రీకాంత్, సాయి, హర్షిత్ పాల్గొన్నారు.

ఆదర్శంగా తీసుకోవాలి

వెల్దండ, జనవరి 12 : వివేకానందను యువత ఆదర్శంగా తీసుకోవాలని మాజీజాతీయ బీసీకమిషన్ సభ్యుడు ఆచారి అన్నారు. ఆదివారం కుప్పగండ్ల గ్రామంలో వివేకానంద విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీసర్పంచ్ శారదమ్మ, ఉపసర్పంచ్ రమేశ్ ఉన్నారు.

కొల్లాపూర్‌లో..

కొల్లాపూర్ రూరల్, జనవరి 12 : మండలంలోని రామాపురం, మాచినేనిపల్లి పంచాయతీలో ఘనంగా వివేకానంద జయంతిని నిర్వహించారు. రామాపురంలో శ్రీరామ్‌యాదవ్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మాచినేనిపల్లిలో నెహ్రూయువకేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో నెహ్రూ కోటానాయక్, కోఆర్డినేటర్ రాజేందర్‌గౌడ్, శ్రీరామ్‌యాదవ్, చంద్రయ్యయాదవ్ పాల్గొన్నారు.



వివేకానంద చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్, అధికారులు

వంగూరులో..

వంగూరు, జనవరి 12 : మండలంలోని కోనాపూర్‌లో వివేకానంద జయంతి వేడుకలను యువజన సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మన్ రాజేందర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు.

చారకొండలో..

చారకొండ, జనవరి 12 : నేటి యువత వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలని ఎస్సై శంషొద్దీన్, గాంధీ యువజన అధ్యక్షుడు పరంజ్యోతి అన్నారు. జూపల్లిలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. జూపల్లిలో గాంధీ యువజనసంఘం ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలను ఎస్సై ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ జగపతి, ఇర్ఫాన్ పాల్గొన్నారు.

ఉప్పునుంతలలో..

ఉప్పునుంతల, జనవరి 12 : మండల కేంద్రంలో వివేకానంద జయంతిని వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో సభ్యులు కాశన్న, మల్లయ్య, వెంకటయ్య, పరుశరాములు పాల్గొన్నారు.

వివేకానందుడి స్ఫూర్తితో ముందుకు సాగాలి

నాగర్‌కర్నూల్ రూరల్, జనవరి 12 : వివేకానందుడి బాటలో ముందుకు సాగాలని వాసవీక్లబ్ అధ్యక్షుడు సాయికృష్ణ, వనితాక్లబ్ అధ్యక్షురాలు అర్థం లలిత అన్నారు. వివేకానంద జయంతిని రాంనగర్‌కాలనీలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నారాయణ, బాలాజీ, హేమారాణి, శివకుమార్, కార్యదర్శి లక్ష్మి, శేఖర్, కోశాధికారి దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్: వాసవి క్లబ్ ఆధ్వర్యంలో

అమ్రాబాద్‌లో వివేకానంద జయంతిలో యువకులు

కల్వకుర్తి: వివేకానందుని చిత్రపటం వద్ద నివాళి

కొల్లాపూర్‌లో పాల్గొన్న ప్రతినిధులు

వంగూరు : కోనాపూర్‌లో..

జూపల్లిలో నివాళులర్పిస్తున్న ఎస్సై, యువకులు

ఉప్పునుంతలలో వివేకానంద జయంతిలో పాల్గొన్న యువకులు

ఖోఖో రాష్ట్రస్థాయిలో పాలమూరు ద్వితీయస్థానం

రాష్ట్రస్థాయిలో ద్వితీయస్థానంలో నిలిచిన ఉమ్మడి పాలమూరు జట్టు

కల్వకుర్తి రూరల్, జనవరి 12 : వరంగల్ జిల్లా గీసుకొండలో నిర్వహించిన సీనియర్ మహిళల ఖోఖో పోటీల్లో ఉమ్మడి పాలమూరు జట్టు ద్వితీయస్థానంలో నిలిచింది. పట్టణంలోని బీఎస్ఎ స్కూల్ గ్రౌండ్స్‌లో సీనియర్ క్రీడాకారుల ఆధ్వర్యంలో ప్రత్యేక క్యాంప్‌లో శిక్షణ పొందిన క్రీడాకారులు ఈనెల వరంగల్ జిల్లా గీసుకొండలో 8నుంచి 11 వరకు జరిగిన రాష్ట్రస్థాయి సీనియర్ పురుషుల మహిళల ఖోఖో పోటీల్లో ఉమ్మడి పాలమూరు జట్టు ద్వితీయస్థానంలో నిలిచారు. ప్రభుత్వం నూతనంగా ప్రకటించిన రాణి రుద్రమాదేవి అవార్డును ఉమ్మడి పాలమూరు జట్టు క్రీడాకారిణి శ్రీలక్ష్మి అందుకోవడంపై ఉమ్మడి పాలమూరు జట్టు ఖోఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విలియమ్స్ సీనియర్ క్రీడాకారులు స్కైలాబ్, రాజు, పీడీలు ప్రకాశ్, పురుషోత్తం, పీఈటీలు బాల్‌రాజ్, బాలస్వామి,కిరణ్, సీనియర్ క్రీడాకారులు వారికి అభినందనలు తెలిపారు.

నేటినుంచి అక్కమహాదేవి రోడ్డుమార్గం ప్రారంభం

అక్కమహాదేవి గుహలు

దోమలపెంట, జనవరి 12 : మండలంలోని పర్యాటకులకు ఆహ్లాదం కల్పించేందుకు అక్కమహాదేవి గుహలకు రోడ్డు మార్గన సఫారి ప్రారంభమవుతుందని ఫారెస్ట్‌రేంజ్ అధికారి గురుప్రసాద్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే వంశీకృష్ణ చేతుల మీదుగా నేడు ప్రారంభిస్తున్నామని డీఎఫ్‌వో రోహిత్‌గోపిడి తెలిపారు.

ఏకలవ్య విగ్రహావిష్కరణ

తెలకపల్లిలో ఏకలవ్య విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ టౌన్, జనవరి 12 : తెలకపల్లి తాసీల్దార్ కార్యాలయం పక్కన ఆదివాసి ఎరుకుల ఏకలవ్య విగ్రహాన్ని ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎరుకుల సంఘం నాయకులు, పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

వాకింగ్ చేయడం అలవాటుగా చేసుకోవాలి

- అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ

విజేతలను సన్మానించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

అచ్చంపేట, జనవరి 12: ప్రతి రోజు వాకింగ్, వ్యాయామం, యోగ లాంటివి చేయడం అలవాటుగా చేసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. సంక్రాంతి పురస్కరించుకొని అచ్చంపేట వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ స్టేడియం నందు మార్నింగ్‌వాక్‌లో భాగంగా నడక పోటీలు నిర్వహించారు. 40-50ఏళ్ల మధ్య వయస్సు గల వారిలో ప్రథమ బహుమతి చందునాయక్, ద్వితీయ బహుమతి భాస్కర్. తృతీయ బహుమతి నాగ, 50-60ఏళ్ల మధ్య వయస్సు గలవారిలో ప్రథమ బహుమతి నిరంజన్, ద్వితీయ బహుమతి స్వామినాథ్,, తృతీయ బహుమతి బిచ్యానాయక్, 40-40ఏళ్ల మధ్యవారిలో ప్రథమ బహుమతి నారాయణ, ద్వితీయ బహుమతి హన్మ, తృతీయ బహుమతి స్వామి, 15 సంవత్సరాల పిల్లలకు నిర్వహించిన రన్నింగ్ పోటీలో ప్రథమ బహుమతి వరుణ్‌చౌహాన్, ద్వితీయ బహుమతి హర్షిత్, తృతీయ బహుమతి రేవంత్ థోడేలు గెలుపొందారు. విజేతలను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ క్యాంపు కార్యాలయం శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు భగీర్‌నాథ్, ప్రధానకార్యదర్శి రమేశ్, కోశాధికారి నాగేశ్వర్‌రావు, గౌరవాధ్యక్షుడు చందునాయక్, గౌరవ సలహాదారులు నర్సోజి, ఎంపీడీవో రాఘవులు, బషీర్, ఖదీర్ పాల్గొన్నారు.

మర్రిపై అభిమానంతో చేతిపై టాటు

మర్రి చిత్రాన్ని వేయించుకున్న మల్లేశ్

తిమ్మాజిపేట,జనవరి 12 : మాజీ మర్రి జనార్దన్‌రెడ్డిపై ఓ యువకుడు తన అభిమానాన్ని చాటుకున్నాడు. పదేండ్లుగా మర్రి ఎమ్మెల్యేగా చేసిన అభివృద్ధి పనులు..వ్యక్తిగతంగా తన కుటుంబాన్ని అందించిన వైద్యపసాయానికి కృతజ్ఞతగా మండల కేంద్రానికి చెందిన చింతకింది మల్లేశ్ తన ఎడమ చేతిపై మర్రి బొమ్మను టాటుగా వేయించుకున్నాడు. ఆదివారం జడ్చర్లలో చిత్రాన్ని వేయించుకున్నట్లు సదరు యువకుడు తెలిపారు.

టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు పరీక్షల్లో మాల్‌ప్రాక్టీస్

నాగర్‌కర్నూల్ రూరల్, జనవరి 12 : జిల్లా కేంద్రంలో జనవరి 11,12 తేదీల్లో నిర్వహించిన టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు ఎగ్జామ్స్ సెంటర్ నిర్వాహకులే అభ్యర్థులకు సహాయపడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. జిల్లా కేంద్రంలో జనవరి 11 నుంచి 17వరకు టైలరింగ్ అండ్ ఎంబ్రాయిడరీ, డ్రాయింగ్ లోయర్, హయ్యర్ పరీక్షలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. కాగా 11, 12 తేదీల్లో నిర్వహించిన టైలరింగ్ అండ్ ఎంబ్రాయిడరీ, డ్రాయింగ్ లోయర్, హయ్యర్ పరీక్షలకు ఉన్న తాడికారుల పర్యవేక్షణ లేక పోవడంతో ఎగ్జామ్ సెంటర్ నిర్వాహకులు ప్రలోభాలకు ఆశపడి వారికి తెలిసిన అభ్యర్థులకు అన్నిరకాలుగా సహాయపడుతున్న విషయం వెలుగులోకి వచ్చింది. మంచిమార్కుల కోసం కష్టపడి నేర్చుకున్న నిజమైన అభ్యర్థులకు పరీక్షా సెంటర్ నిర్వాహకులు చాలా అన్యాయం చేస్తున్నారని వాపోయారు. ఇప్పటికైనా డీఈవో పరీక్షా సెంటర్లపై పర్యవేక్షణను ఏర్పాటు చేసి అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరారు.

రంగవల్లులు మహిళల చిరుస్వప్నాలు

నాగర్‌కర్నూల్లో సంక్రాంతి రంగవల్లుల విజేత మహిళలు

నాగర్‌కర్నూల్ రూరల్, జనవరి 12 : జిల్లా కేంద్రంలోని 23వవార్డులో ఆదివారం సంక్రాంతి రంగవల్లుల పోటీలు నిర్వహించారు. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని అప్పుడేసమాజంలో రాణిస్తారని ఆమెఅన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంతరిక్షంలోకి మహిళా కాలుమోపిన, ఇంకా సమాజంలో వివక్ష, చిన్నచూపుతో అనేకరకాల ఇబ్బందులకు గురి చేస్తున్నారని రక్షణ లేకుండాపోయిందని ఎన్ని చట్టాలు వచ్చినా మహిళలపై దాడులు ఆపలేపోతున్నాయన్నారు. గెలిచిన అభ్యర్థులకు బహుమతులు ప్రదానం చేశారు. మొదటి బహుమతి సల్మా బేగం, రెండోబహుమతి మల్లీశ్వరిలు గెలుచుకున్నారు. న్యాయ నిర్ణేతలుగా రమాదేవి, సరళ పాల్గొన్నారు.

వేడుకగా ముగ్గుల పోటీలు

కొల్లాపూర్ రూరల్, జనవరి 12 : పట్టణంలో మాధవస్వామి ఆలయంలో ఆదివారం సంక్రాంతి సంబురాలు నిర్వహించారు. మహిళలు, విద్యార్థినులు పాల్గొని గెలుపొందిన మహిళలకు మొదటి బహుమతిగా 3 తులాల బంగారం, రెండోబహుమతిగా రెండు తులాల బంగారం మూడో బహుమతిగా ఒకతులం బంగారం ఇవ్వనున్నట్లు తెలియజేశారు.

కొల్లాపూర్‌లో ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలు

అభివృద్ధికి తోడ్పాటునందిస్తా

వెల్దండ, జనవరి 12 : ఆలయాల అభివృద్ధికి అన్నివిధాలా తోడ్పాటునందిస్తానని ఎమ్మెల్యే నారాయణరెడ్డి అన్నారు. ఆదివారం గుండాల ఆలయంవద్ద సీసీ రోడ్డు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీనిర్మాణ పనులను సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు వంశీచంద్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందన్నారు. కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ బాలా జీంగ్ ఉన్నారు.

పేదరెడ్డిల అభ్యున్నతికి కృషి

వెల్దండ, జనవరి 12 : రాష్ట్రంలో ఉన్న పేదరెడ్డి కులస్థుల అభ్యున్నతికి ప్రతిఒక్కరూ తోడ్పాటునందించాలని ఎమ్మెల్యే నారాయణరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని తోడేటి చెన్నారెడ్డి గార్డెన్‌లో నిర్వహించిన రెడ్డి సేవా సమితి తాలూకా సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథులుగా పాల్గొని క్యాలెండర్‌ను మాజీఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ విజితారెడ్డి, వెల్దండ మాజీసర్పంచ్ భూపతిరెడ్డితో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో తాలుకా అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి ఉన్నారు.

సీసీరోడ్డు, నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

అత్మీయతను చాటిన అన్నదమ్ములు

- ఒకే కుటుంబానికి చెందిన 46 మంది అన్నదమ్ములు ఆత్మీయ సమ్మేళనం

చారకొండ, జనవరి 12 : కలిసిఉంటే కలదు సుఖం అనేవిధంగా మండలంలోని సిరుసనగండ్ల గ్రామంలో నారాయణ్ అనే ఒకే కుటుంబానికి చెందిన 46 మంది అన్నదమ్ములు కలిసి ఆదివారం సిరుసనగండ్ల సీతారామచంద్రస్వామి ఆలయ ఆవరణలో ఘనంగా ఆత్మీయ సమ్మేళనం జరుపుకొన్నారు. ఇతరప్రాంతాల్లో స్థిరపడిన వారు సంక్రాంతి సందర్భంగా గ్రామానికి వచ్చి అందరూ కలిసి ఒకేచోటకు చేరి తమ కష్ట, సుఖాలను పంచుకొని సంతోషంగా గడిపారు.

సిరుసనగండ్లలో ఆత్మీయ సమ్మేళనంలో అన్నదమ్ములు

బాధిత కుటుంబానికి సరుకులు అందజేత

కల్వకుర్తి, జనవరి 12 : పంజుగులకి చెందిన లింగమ్మ కుటుంబానికి ఉప్పల చారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంల